నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
5 జూన్ 2025


# వంగర ఆసుపత్రిలో పర్యావరణ దినోత్సవం



**భీమదేవరపల్లి జూన్ 5 (నినాదం న్యూస్):** గురువారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని వంగర ప్రభుత్వ ఆసుపత్రి లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా వైద్య అధికారిని డాక్టర్ రుబీనా మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని అన్నారు. మారుతున్న జీవనశైలి ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ అవడంతో ఇప్పటికే అనేక దుష్పరిణామాలను చూస్తున్నామని, దీనితోపాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే అనేక సమస్యలను చూడాల్సి వస్తుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని తమ ఇంటి పరిసరాలలో మొక్కలు ఎక్కువగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు



**భీమదేవరపల్లి జూన్ 5 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మూడవరోజు భూభారతి రెవెన్యూ సదస్సు గట్ల నర్సింగాపూర్ గ్రామంలో జరిగింది. మొదటి రెండు రోజులు భీమదేవరపల్లి, కొప్పూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సు భీమదేవరపల్లి మూడో రోజు గట్ల నర్సింగాపూర్ గ్రామంలోని రైతు వేదికలో జరిగింది. ఈ రెవెన్యూ సదస్సులు భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ సదస్సులలో రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోగా అక్కడే ఉన్న రెవెన్యూ సిబ్బంది వాటిని తీసుకొని ఆన్లైన్లో పొందుపరుస్తున్నారు. ఈ మూడు రోజుల దరఖాస్తులలో సుమారు 300 వరకు దరఖాస్తులు రాగా, అత్యధికంగా సాదా బైనమాలపైనే వస్తున్నాయి అని తహసిల్దార్ రాజేష్ తెలిపారు. ఈనెల 16 వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక్కో రోజు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని ఇప్పటికే ఆయా గ్రామాలలోని రెవెన్యూ సదస్సుల వేదికలు, తేదీలు ఖరారు అయ్యాయని రైతులు వారి వారి గ్రామాల్లోకి వచ్చినప్పుడు వారి సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం లో ఇచ్చిన అవకాశాల మేరకు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ధరావత్ సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాజు, శ్రీధర్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడలో కుక్క కంటికి శస్త్ర చికిత్స

**కోదాడ, జూన్ 5(నినాదం న్యూస్):** కంట్రోల్లో కుక్క ఉండడం లేదనే కోపంతో ఓ వ్యక్తి ఇనుపరాడ్డుతో కుక్క తలపై బాదడంతో ఎడమ కన్ను గుడ్డు కండరాలతో సహా బైటకు వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉంది. కాగా కోదాడ ప్రాంతీయ పశువైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. పెంటయ్య శస్త్ర చికిత్స నిర్వహించి కుక్కకు శాశ్వత అంధత్వం పొందకుండా కాపాడారు. కుక్క ప్రాణాలు కాపాడిన వైద్యుడిని స్థానికులు అభినందించారు.

## కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం జూన్ 5 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి గారి సోదరుడు యనమల కొండల్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి గారు మరియు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మద్ది చైతన్య రెడ్డి మన కింద యూనిస్ అనిల్ మొదలగువారు పాల్గొన్నారు

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కలిసిన ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్):** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..ఈ సందర్భంగా పార్టీ నిర్మాణంపై పలు సూచనలు చేశారు.హుజురాబాద్ లో ప్రణవ్ మంచి ప్రదర్శన కనబరుస్తున్నారని కొనియాడారు.ఇదే విధానాన్ని కొనసాగిస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి సీట్లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్,ఇల్లందకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోఠి,యూత్ కాంగ్రెస్ నాయకులు రవి,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి,అజయ్,ప్రణయ్,సాయి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆకలి తెచ్చిన తంట.. డబ్బాలో ఇరుక్కున్న శునకం తల

### -అయ్యో పాపం.. ఎరక్కపోయి వచ్చి ఇరుక్కుపోయింది



**కోదాడ(అనంతగిరి),జూన్ 5(నినాదం న్యూస్):** ఆకలి తెచ్చిన తంట ఓ శునకాన్ని అవస్థ పాలు చేసింది.ఆకలి తీర్చుకొనేందుకు డబ్బాలో తలపెట్టిన కుక్క ఆ తర్వాత బయటకు రాక నానా పాట్లు పడింది.పాపం ఆ శునకం తన పరిస్థితి నుంచి బయటపడాలని ఆరాటపడుతూ విధి మొత్తం తిరిగింది. సాయం చేద్దామని స్థానికులు వెళితే భయంతో పరుగెత్తింది.. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని ఐదవ వార్డులో ఓ వీధి కుక్క ఖాళీగా ఉన్న ప్లాస్టిక్ డబ్బాలో ఏదో తిందామని తల పెట్టింది.అయితే అనుకోకుండా కుక్క తల ఆ డబ్బాలో ఇరుక్కుపోయింది. దీంతో కుక్క కంగారుపడి ఇరుక్కున్న డబ్బాలో నుంచి తలను వదిలించుకోవాలని వీధి గుండా పరుగులు తీసింది. ఆ కుక్కకు సాయం చేయాలని చూసిన కాలనీవాసులను చూసి మరింత భయపడింది. అవస్థలు పడుతున్న కుక్కను మెల్లగా అనుసరించి%ొ%అదే వార్డుకు చెందిన కంటు లాజర్ చివరికి డబ్బా లో ఇరుక్కున్న కుక్క తలను బయటకు తీశారు. ఇక కుక్క ఊపిరి పీల్చుకుని బ్రతుకు జీవుడా అనుకుంటూ అక్కడి నుంచి నుంచి ఉడాయించింది.

## అంతా మా ఇష్టం...

# ఇష్టమైతే రండి లేదంటే రాకండి

- ఇసుక క్వారీల్లో దోపిడి పర్వం..
- లోడింగ్ చార్జీల పేరుతో 2500 వసూలు
- పట్టించుకునే నాధుడే కరువు



**మహాదేవపూర్ జూన్ 5, ( నినాదం న్యూస్):** గత కొంతకాలంగా స్తబ్దంగా ఏలాంటి దోపిడీకి తావు లేకుండా నడిచిన ఇసుక క్వారీలు మళ్లీ దోపిడి పర్వానికి తెరలేపాయి. కొద్ది నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇసుక క్వారీలలో వసూళ్ల పర్వాన్ని, అధిక లోడింగ్ ను కఠిన తరం చేసి ఉన్నతాధికారుల పర్యటనలతో హడలెత్తించి ఇసుక క్వారీలలో టీజీఎండిసి అధికారులతోపాటు మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులను సైతం ఇసుక క్వారీలలో విధులు నిర్వహించేలా చేసి అధిక లోడింగు, దోపిడిపర్వానికి చెక్ పెట్టింది. కాగా మళ్లీ ఇసుక క్వారీ యజమానులు లోడింగ్ చార్జీల పేరుతో 2000 రూపాయల నుండి 2500 రూపాయల వరకు వసూలు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.

**ఇష్టమైతే రండి లేదంటే రాకండి**

ఈ దోపిడీపర్వంపై లారీ యజమానులు ఇసుక క్వారీలో పనిచేస్తున్న సిబ్బందిని డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే మీ ఇష్టమైతే రండి లేదంటే రాకండి లోడింగ్ చార్జీలు చెల్లిస్తేనే లోడింగ్ చేస్తామని కరాకండిగా చెప్తూ ఉండటం చర్చనీయాంశంగా మారింది. విధులు నిర్వహిస్తున్న టీజీఎండిసి సిబ్బంది తమకేమీ తెలియదు అన్నట్లు ప్రవర్తిస్తుండడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**క్వారీలలో సీసీ కెమెరాలు**

రాష్ట్ర ప్రభుత్వం దోపిడి పరువానికి అడ్డుకట్ట వేయడానికి సుమారు కోటి రూపాయల వ్యయంతో మండలంలోని కొన్ని ఇసుక క్వారీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఆ సీసీ కెమెరాలు ఉన్నా కూడా క్వారీ యజమానులు మాత్రం అవేవీ తమను ఏమి చేయలేవని డబ్బులు ఇస్తేనే లోడింగ్ చేస్తామని భాజాప్తాగా చెప్తున్నట్లు డ్రైవర్లు వాపోతున్నారు.

**ఎలికేశ్వరం క్వారీలో విచ్చలవిడిగా దోపిడీపర్వం**

మహదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం క్వారీలో విచ్చలవిడిగా దోపిడీపర్వం కొనసాగుతుంది సీసీ కెమెరాలు ఉన్నా కూడా చెట్ల చాటు నుండి డ్రైవర్లను పిలిపించుకొని లోడింగ్ చార్జి పేరిట 2000వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంకా బరితెగించి లారీల మధ్యలో నిలబడి మరి లోడింగ్ కు వెళ్లే లారీల డ్రైవర్ల వద్ద నుండి టీజీఎండిసి సిబ్బంది ముందే వసూలు చేయటం ఆ సిబ్బంది సైతం వారికి అండగా నిలవడం గమనార్హం.

## శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోండి

### -డిఎస్పి రామ్మోహన్ రెడ్డి



**మహదేవపూర్ జూన్ 5,( నినాదం న్యూస్):** బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక ముస్లిం పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగను ఎలాంటి హింసకు తావు ఇవ్వకుండా శాంతియుత వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పవన్ కుమార్ తో పాటుముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**మంథని టౌన్ జూన్ 5 (నినాదం న్యూస్):** మంథని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థినిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. శ్రీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో ఎస్టీ కేటగరీలో 20, బైపీసీలో 10 ఖాళీలు ఉన్నాయన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు 16 వ తేదీ వరకు సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలన్నారు.

# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

### -170 మందికి హైదరాబాద్‌లో శస్త్రచికిత్సలు




**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్):** జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండో విడత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. హుజరాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు, గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి, వారిని శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌కు తరలించారు. జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత వాహనం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు.త్వరలోనే హుజురాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ చీకటి బతుకుల్లో వెలుగు నింపుకోవాలని జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.కాగా, మొదటి వైద్య శిబిరంలో భాగంగా 3,000 మందికి పరీక్షలు నిర్వహించి, 500 మందికి పైగా ఆపరేషన్లు చేశామని, మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేశామని జయపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత కంటి పరీక్షల పట్ల గ్రామ ప్రజలు జయన్న ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## భూభారతి సదస్సులో పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవాలి



**భూపాలపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):** ప్రభుత్వం నిర్వహించే భూభారతి సదస్సులో రైతులు పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రెవెన్యూ సమస్యలపై చర్చించడంతో పాటు, ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం నగరంపల్లి గ్రామంలో 32 మంది. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నగరంపల్లిలో మొత్తం 400 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆశ్రయంతో కూడిన ఇంటిని అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 20వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బడిబాటను పటిష్టంగా నిర్వహించాలి

### - కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):** విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జూన్ 6 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో "బడిబాట" కార్యక్రమాన్ని జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియచెప్పి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు.ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా, అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు. జూన్ 6వ తేదీన గ్రామసభలు నిర్బహించి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని, బడి ఈడు పిల్లల వివరాలు సేకరించి గ్రామ విద్యా రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు.8 నుండి 10వ తేదీ వరకు డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. జూన్ 11న పాఠశాల నిర్వహణ కమిటీలు, గ్రామ సమాఖ్యలు, గ్రామ పెద్దలు తదితరులతో సమావేశం నిర్వహించి 6 నుండి 10 వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలు పరిశీలన చేయాలన్నారు. బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని తెలిపారు.జూన్ 12న విద్యాలయాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పండుగ వాతావరణంలో విద్యార్థుల ను ఆహ్వానం పలకాలని తెలిపారు. డీఈవి రాజేందర్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, రాజరత్నం, వైద్యశాఖ అధికారి డా మధు సూదన్, కార్మిక శాఖ అధికారి వినోదా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావం‍ణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరి రక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాల యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌కు చెక్ పెట్టండి - పర్యావరణాన్ని కాపా డండి అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వచ్చే అనారోగ్య సమస్యపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరంస్వచ్ఛతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, కెటిపిపి ఎస్ ఈ రామ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
6 జూన్
2025



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- పిపిఏపిఎస్ కార్యదర్శి మోత్కూరు మల్లేష్
- సదస్సుకు అధ్యక్షత వహించిన గంధ మల్ల యాదయ్య



**జవహర్ నగర్, జూన్ 5 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ పర్యావరణ పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పి పి ఏపీ ఎస్ ప్రధాన కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ పిలుపునిచ్చారు. గురు వారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని బాలాజీ నగర్ దళిత సంక్షే మ భవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా పి పి ఏపి ఎస్ అధ్యక్షుడు గంధమల్ల యాదయ్య అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిపిఏ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత ఆరోగ్య రక్షణ పట్ల మాట్లాడుతూ మన చుట్టూ ఆవరిం చుకున్న గాలి నీరు వెలుతురుబట్టి వాతావరణం లో సకల మూలకాలను పర్యావరణం అంటారని గుర్తు చేశారు. పంచభూతాలు మనిషి మనగడకు గుండెకాయ లాంటివని ప్రకృతిలోని సకల జీవరాసుల పరిరక్షణ పర్యావరణం పైనే ఆధారపడి ఉన్నదని గుర్తు చేశారు. అటు పర్యావరణ సామాజికవేత్తలు మరోవైపు ప్రభుత్వాలు పర్యావరణం పట్ల ప్రజలకు అనేక రూపాల్లో చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రజల్లో ఎలాంటి మార్పు రాకపోగా ఎప్పుడో జరిగే ప్రమాదాలకు నష్టాలకు ఇప్పటినుండి ఎందుకలా పెడచెవున పెడుతున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే తరానికి మంచి సమాజంతో పాటు ఆరోగ్యం శుభ్రత కల్పించాలని చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతిమ బూనాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో క్యాన్సర్ కు దారి తీసే జప్ఫుటో మొక్కలను తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టా లని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ఏక స్వామి, మహిళా విభాగం సుప్రియ రెడ్డి, పిఓడబ్ల్యూ (విముక్తి) పెరక సునీత, బిసి సామాజికవేత్త వడ్డెర నర్సన్న, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎండి పాషా మీయ , బహుజన రక్షణ సమితి విజయశంకర్, ఇప్ట షేక్షావలి, సందీప్, దాసు, యాదగిరి, కరణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరపాలకసంస్థలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

- మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటిన కమిషనర్



**జవహర్ నగర్, జూన్ 5 (నినాదం న్యూస్):** కాలు ష్యం వల్ల శ్వాస సమస్యలు దృష్టి దోషాలు పిల్లల బుద్ధి మాంద్యం ఊపిరితిత్తుల క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని జవ హర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా మున్సి పల్ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిష నర్ మాట్లాడుతూ, పెట్రో లియం ఉత్పత్తులతో వెలువడిన సీసం ఏరో సాల్ట్ సల్ఫర్ డయాక్సైడ్, నైట్రస్ డయాక్సైడ్, ఆక్సైడ్, క్లోరో ఫ్లోరో కార్బన్లు అమోనియా హైడ్రో కార్బన్లు వంటివి కాలుష్యానికి ప్రమాద హేతువులని వీటివల్ల కళ్ళు శ్వాస కోశ సంబంధాల వ్యాధులేకాక ఊపిరితిత్తులు దెబ్బ తినడం అలర్జీ అస్తమా కళ్ల మంటలు గొంతులో నొప్పి తదితర వ్యాధులు ప్రబలు తాయాని, కాలుష్య సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపారు. ఓజోన్ నుండి అతి నీళ్లలోహిత కిరణాలు ప్రత్యక్షంగా భూమిని చేరడం వల్ల అనేక నష్టాలు సంభవిస్తాయని వాయు కాలుష్యం నీటి కాలుష్యం భూ కాలుష్యం ధ్వని కాలుష్యం సముద్ర కాలుష్యం ఉష్ణ కాలుష్యం ఘన వ్యర్థాలు కాలుష్యం రేడియోధార్మిక కాలుష్యం వల్ల తీవ్ర నష్టం ఏర్పడుతుందని తెలిపారు. ఇన్ని రకాలుగా నష్టం కలిగిస్తున్న వాయు కాలుష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరు నడుంబించాలని దీనికోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అధికారులతో కలిసి మొక్కలు నాటడం, మహిళా సంఘాలు, మున్సిపల్ సిబ్బందికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నగేష్, ఆర్వో వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్లు, వాడ్ ఆఫీసర్స్, జూనియర్ అకౌం టెంట్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్, మున్సిపల్ సిబ్బంది, మెంపా సివో భార్గవి, మహిళా సంఘాల మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్య రహిత సమాజానికి అందరూ మొక్కలు నాటాలి : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రకృతి మనకిచ్చిన వనరులను మనం అవసరానికి మించి వాడుకుంటు న్నామని, గాలి, నీరు, ఆహారం సమస్తం కలుషితమవుతున్నాయని, విషపూరిత వైరస్‌లు చాలా పుట్టుకొస్తున్నాయని వాటన్నింటిని అధిగమించాలంటే ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజానికి కృషి చేయాలనీ శేరిలింగంపల్లి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పిలుపు నిచ్చా. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుందన్నారు. జీవరాసులకూ సమాన హక్కు ఉన్న ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుందని తెలిపారు. ప్రకృతిని ప్రేమిస్తూ, పర్యావరణాన్ని రక్షిస్తూ, ముందుకు సాగితే ప్రకృతి మన భవిష్యత్ తరాలకు సాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, లత, రోజా, నాయకులు సయ్యద్ గౌస్, సంఘ, దేవేందర్, అమన్, బాలరాజు సాగర్, సందీప్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, నర్సింహ గౌడ్, టోనీ, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



**మహేశ్వరం జూన్ 5 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెట్లను పెంచి కాలుష్యాన్ని నివారించాలని టిపిసిసి సభ్యులు, ఆమనగల్లు మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని కడ్తాల మండలం మైసిగండి గ్రామంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్య నాయక్ అధికారులు నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సరీల ద్వారా మొక్కలు పెంచే కార్యక్ర మాన్ని చేపట్టిందన్నారు. ప్రతి గ్రామంలో హరిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా వివాహ వేడుకలకు ఆరుబయట జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం పట్టణీకరణతో సిమెంట్, బీటీ రోడ్లు పెరిగాయని బహుళ అంతస్తులు ఎక్కువయ్యాయి వర్షం పడితే భూమిలోకి నీరు ఇంకే పరిస్థితి లేదు. ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని భూతాపంతో వాతావరణంలో అనేక మార్పులు ఏర్పడుతున్నాయి ఎవరికి వారే నాకెందుకు అనేవారు.. అధికమయ్యారు ఇలాంటి పరిస్థితుల్లో పర్యా వరణానికి మనందరం మేలు చేయాలని అందుకోసమే మొక్కలు నాటి వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హిరాసింగ్, తులసి రామ్ నాయక్, సాయికుమార్, కార్యదర్శి జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, బిచ్య, చందు కాంగ్రెస్ పార్టీ నాయకులు జవహర్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి



**చేవెళ్ల జూన్ 05 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి పేర్కొ న్నారు. గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని హైదరా బాద్ నగరంలోని సనత్ నగర్ లో తెలంగాణ పొల్యూషన్ బోర్డ్ ఆధ్వ ర్యంలో, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యావ రణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజే శారు. వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ, తగురు జాగ్రత్తలు పాటించాలని, ప్రతిఒక్కరూ మన ఇంటి నుండే ప్రారంభించాలి. ప్రపంచం కాలు ష్యపు కారణంగా మారిపోతున్న నేపథ్యంలో,ప్రజల ఆరో గ్య భద్రత కోసం మనం మరిన్ని పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని, అన్నారు. కాలుష్య నియం త్రణ మండలి చర్యలు ప్రజలకు మేలు కలిగేలా,ప్రకృతి పర్యావరణం పరిరక్షణ కోసం గట్టిగా పనిచేసి గ్రీన్ తెలంగాణా దిశగా కృషి చేయాలన్న ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ గుగులోత్ రవి , తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్‌నగర్‌లో దశాబ్ద కాలంగా చక్రబంధంలో ఉన్న సమస్య త్వరలో విముక్తి

- గౌతమ్‌నగర్ ఆర్‌యుబి నిర్మాణం కోసం వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే పరిశీలన



**అల్వాల్, జూన్ 5( నినాదం న్యూస్) :** గౌతమ్ నగర్ ప్రజలకు రైల్వే చక్రబంధం నుండి విముక్తి కలిగించడానికి గౌతంనగర్ రైల్వే గేట్ వద్ద ఆర్యూబి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మల్కాజ్గిరి శాసనస భ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురు వారం రైల్వే, జిహెచ్ఎంసి, జలమం డలి, ప్రాజెక్టు అధికారులతో కలిసి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులు సమన్వయం చేసుకొని త్వరలో ఆర్యూబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దశాబ్ద కాలంగా నెలకొన్న రైల్వే గేట్ సమస్య నుంచి త్వరలో ప్రజలు విముక్తి చెందుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవి ప్రకాష్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ డి ఈ సుదర్శన్, ఎలక్ట్రికల్ లైన్మెన్ రమేష్, కన్స్ట్రక్షన్ డి ఈ బాగయ్య, జలమండలి జిఎం సునీల్ కుమార్, ఏ ఈ నవీన్, జిహెచ్ఎంసి డి లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, టౌన్ ప్లానింగ్ డిపిఎస్ సంగీత, నాయకులు మేకల రామ్ యాదవ్, జెఎసి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బాలిక అదృశ్యం

**- పిఎస్‌లో ఫిర్యాదు చేసిన తల్లి**



**జవహర్ నగర్ జూన్ 5 (నినాదం న్యూస్):** మతిస్థిమితం లేని బాలిక ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం బిజేఆర్ నగర్ కు చెందిన మస్కూరి సింధు (13) కొంత కాలంగా మానసిక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంది. బాలాజీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి వరకు చదువుకొని మానివేసింది. ఈనెల రెండవ తేదీన ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు ఈ మేరకు తల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. గతంలోనూ సింధు పలుమార్లు ఇంటి నుండి వెళ్లి తిరిగి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** నియోజ కవర్గంలో నెలకొన్న ప్రతి సమస్యను దశలవారీగా శాశ్వ తంగా పరిష్కరిం చేందుకు, పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని, సమస్యల పరిష్కారంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణం గా మౌలిక వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ సీసీ రోడ్లు, ఆదిత్య నగర్, సుభాష్ చంద్రబోస్, ఇజత్ నగర్, భిక్షపతి నగర్ లోని శ్మశానవాటికలో చెపటాల్సిన అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ పాలన కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అద్భుతమైన పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రజా పాలన ఉంటుందని అన్నారు.

# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**మహేశ్వరం, జూన్ 5 (నినాదం న్యూస్) :** దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, ఎమ్మెల్యే సాహెబ్ అబ్దుల్ హసన్ సీనియర్ నాయకులు ఫరాహన్ ఖాన్ అధికా రులను కోరారు. హైదరాబాద్ జిల్లా చంద్రయన్న గుట్ట నియోజకవర్గం ఎన్ ఎస్ సి డివిజన్ కార్పొరేటర్ ఆదేశంతో డివిజన్ పరిధిలోని నవాబ్ సాహెబ్ కుంట డివిజన్ 47 పరిసరాల ప్రాంతాల్లో దోమల నివారణకు అవగాహన కల్పించారు. ప్రాంతాలలో ఆయన మలేరియా సిబ్బందితో కలిసి ఫాగింగ్ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది క్రమంతప్పకుండా ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్, ఎండి అజాం, నాయకులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మొక్కలను నాటిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ నరసింహా



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్య తగా తీసుకోవాలని, పచ్చదనాన్ని పెంచుకుం దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంను పాటించాలని టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి జగద్గిరిగుట్ట సిఐ నరసింహ మొక్కలు నాటి పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని నినదించారు. పిల్లలందరూ తమ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షిస్తే భావితరాలకి స్వచ్ఛమైన పర్యావరణం ఇవ్వవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

**మహేశ్వరం, జూన్ 5 ( నినాదం న్యూస్) :** హైదరాబాద్ గాంధీభవన్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మరియు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నాగర్కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న డీసీసీఅధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి కూచుకుల్ల రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బలాజి సింగ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ కుమార్ అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు సేవాదళ్ మిద్దె రాము, పాల్గొన్నారు



# రేషన్ కార్డ్ దారులకు ఒక్కొక్కరికి నాలుగు కిలోల బియ్యం పంపిణీ

- ఇంటికి నలుగురు ఉంటే 48 కిలోల సన్న బియ్యం ఉచిత పంపిణీ
- జాతీయ ఉత్పత్తి పంపిణీ దుకాణం ముందు క్యూ లైన్లు కడుతున్న జనం
- మురాయిస్తున్న సర్వర్లు.
- మేము పని చేసుకోవాలా రేషన్ షాపులలో పడిగాపులు కాయాలా



**అల్వాల్, జూన్ 5( నినాదం న్యూస్)** వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల రేషన్ సన్నబియ్యాన్ని ఆహార భద్రత కార్డు దారులకు జాతీయ ఉత్పత్తి చౌక దుకాణాల నుండి ఉచిత పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల కోట ఒకసారి ఇస్తుండంతో సర్వర్లు పనిచేయక కార్డ్ దారులు రేషన్ షాప్ ల వద్ద ఇబ్బంది పడుతున్నారు. మూడు నెలలకు కలిపి మనిషికి 12 కిలోల చొప్పున సన్న బియ్యం అంటే. ఇంటికి నలుగురు ఉంటే 48 కిలోల సన్న బియ్యం ఉత్పత్తి చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా దొంగ రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్కు అమ్ముకునే వారికి చేతినిండా పని దొరికినట్లేనని ఉచితంగా వచ్చే సన్నబియ్యాన్ని కిలో 15 రూపాయల చొప్పున అమ్ముకునే పరిస్థితి ఉందని జనం గుసగుసలు పెడుతున్నారు. ప్రజలుఉదయం నుండి రాత్రి వరకు రేషన్ షాపులో పడిగాపులు కాస్తున్నరు. ఒక కార్డుకి ఆరుసార్లు పంచింగ్ చేయాల్సి వస్తుంది. ఒక కార్డుకు 18 కిలోలు ఉంటే 15 ఒకసారి 3 కిలోలు, ఆరు కిలోల కార్డుదారుడు 5 కిలోలు ఒకసారి, ఒక కిలో ఒకసారి వేలిముద్రలు పెట్టాల్సి వస్తుంది. అంటే ఒక కార్డుదారుడు ఆరుసార్లు వేలిముద్రలు వేయాలి. సరే అలా అనుకుంటే మధ్యలో సర్వర్ సరిగా పనిచేయడం లేదు అని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము పనిచేసుకోవాలా లేదా రేషన్ షాపుల్లో పడిగాపులు కాయాలా గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడవలసి వస్తుందని ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల రేషన్ ఏమోగానీ లైన్లో ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రభుత్వం. దీనిపై చర్యలు చేపట్టి కోవిడ్ సమయంలో పంపిణీ చేసిన విధంగా తొందరగా అయ్యే పద్ధతిలో పంపిణీ చేయాలని కోరుకుంటున్నారు. సర్వర్లు సరిగా రాక రేషన్ దుకాణ దారున్ని నిందిస్తున్న ప్రజలు. సందర్భంగా రేషన్ దుకాణదారుడు ఈ సర్వర్ సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రజలు మేమేదో చేస్తున్నామని మమ్ములను నిందిస్తున్నారని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం పోలీసు వ్యవస్థ వీరిపై నిగా పెట్టి సన్న బియ్యం వారి చేత పడకుండా పేదవారి కడుపు నింపేలా చూడాలని ఆస్తులు అంతస్తులు ఉన్నవారికి రేషన్ బియ్యం ఇస్తే దళారులకు అమ్ముకుంటున్నారని పేదలు గగ్గోలు పెడుతున్నారు. ఇకనైనా వారిపై నిగా పెట్టాలని సన్న బియ్యం బ్లాక్ మార్కెట్ తరలకుండా భద్రత వ్యవస్థను పటిష్టం చేయాలని సామాజిక వేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు

### వర్షాకాలంలో సంభవించే వరదల పట్ల

# యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



**భూపాలపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):** వర్షాకాలంలో సంభవించే వరదల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశపు హాలులో వర్షాకాలంలో వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని శాఖల అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే వర్షాకాలంలో వచ్చే వరదలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మన జిల్లాకు ప్రత్యేక రిజర్వ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2023వ సంవత్సరంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని, చెరువులు తెగిపోయి మోరంచపల్లి గ్రామంతో పాటు మరి కొన్ని గ్రామాలు వరద ముంపు గురయ్యాయని తెలిపారు. అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా చెరువులను పరిశీలించి పటిష్టతను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. చెరువు కట్టలను పరిశీలించాలని సూచించారు. చెరువులలో నీటి నిల్వలపై ప్రతి రోజు పై నివేదికలు అందించాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు కల్వర్టులు, లోలెవల్ వంతెనలు, పాత వంతెనలను పరిశీలించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతి, మున్సిపాల్టీ అధికారులు గ్రామాలు, పట్టణ పరిధిలో వరదలు సంభవించే ప్రాంతాలల్లో చెత్త చెదారాలను తొలగించి. మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలన్నారు. వరద ప్రవాహానికి నీటి మునిగే గ్రామాలలో కాలువలల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని సూచించారు. నీటి నిల్వలు వల్ల మురుగునీటి కాల్వల నుండి నీరు పారి ప్రజలకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. గ్రామాలలోను, మున్సిపల్ పరిధిలోను శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వర్షాల సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అంటు వ్యాధులు నియంత్రణకు దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వరదలు సంభవించే ప్రాంతాలల్లోను, వాగులు, చెరువు కట్టలు, ముంపు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వరిగిపోకుండా దృఢంగా ఉండేంలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్య శాఖ ద్వారా గ్రామాల వారిగా గజ ఈతగాళ్లను అందుబాటులో తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ముంపు ప్రాంత రైతులను అప్రమత్తం చేయాలని ఎరువులు, ఇతర వ్యవసాయ సంబంధిత వస్తువులు భద్రపరిచేలా అవగాహన కల్పించాలని సూచించారు. వరదలు సమయంలో వ్యవసాయ పనిముట్లు ముంపుకు గురికాకుండా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలలో భాగంగా ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలను తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వ్యాప్తి నిరోదానిక్ ఆయిల్ బాల్స్ వేయాలని, ఆశా సిబ్బంది గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో కావలసిన వ్యాక్సిన్ లు ,ఇతర మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆర్ డబ్ల్యూ ఈఎస్ శాఖ ద్వారా త్రాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని క్లోరోస్కోప్ పరికరం ద్వారా ప్రతి రోజు నీటి నాణ్యతలను పరిశించాలని తెలిపారు. అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్ అధ్వర్యంలో 20 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదేని సమయంలో ఎక్కడ చెరువులు తెగినా వరదలు వచ్చిన అధికారులు వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని పోలీస్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని గత 5 సంవత్సరాలలో తహసీల్దార్ లు తమ మండలాల పరిధిలో ఎక్కడ ఎక్కడ వరదలు సంభవిస్తాయో అట్టి ప్రాంతాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో సహాయక కేంద్రాల ఏర్పాటుకు గజ ఈతగాళ్లు, అందుబాటులో ఉన్న బోట్లను రెడీ చేసే పెట్టుకోవాలని అందరూ అధికారులు సమన్వయంగా ఉంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి, డిఆర్డీఓ, తహశీల్దార్లు, ఎంపిడి ఓలు,మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## సహాయక చర్యలకు సన్నద్ధంగా ఉండాలి

### -మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి



**మంగపేట, జూన్ 05 (నినాదం న్యూస్):** రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలకు సహాయక సేవలను అందించడానికి మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు,అధికారులు సన్నద్ధంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బద్రు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు అందించడానికి, వరద తర్వాత తీసుకోవలసిన చర్యలలో సకాలంలో పనులు జరగడానికి గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కమిటీల్లో ఇద్దరు సభ్యులు ఉంటారని వారు వర్షాలు ప్రారంభమై వర్షాకాలం పూర్తయ్యే వరకు 24 గంటలు సంబంధిత అధికారుల సలహాలను, సూచనలను పాటిస్తూ ముంపు ప్రాంతాల్లో సేవలు అందిస్తారని తెలిపారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడంలో అక్కడ సౌకర్యాలు కల్పించడం లో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలకంగా వ్యవహరించవలసి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయో లేవో పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ సాదుల ప్రభాకర్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, పిఆర్ ఏఈ నిహిత్, ఇరిగేషన్ ఏఈ వలీమ్, హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచాలి

**ఖమ్మం, జూన్ -05:(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరెట్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహణ, ఇం దిరా డెయిరీ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నూతనంగా చేపట్టిన ఉపాధ్యాయుల నియామకం, వస్తున్న మార్పుల అంశాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు, టాపర్స్ వివరాలతో వీడియోలు రూపొందించి వివరించాలన్నారు.

## డ్రగ్స్ మహమ్మారి నుంచి నేటి తరాన్ని కాపాడుకుందాం

### పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి



**ఎల్కతుర్తి మే 5 (నినాదం న్యూస్):** డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా ఎల్కతుర్తి మండలం లోని కేశవపూర్, తిమ్మాపూర్ ,ఆరేపల్లి, బావుపెట జేఏసీ మరియు ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది . పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యా ర్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతక ఈ డ్రగ్స్ ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా ,ఉద్యో గులుగా ,రాజకీయ నాయకులుగా ,పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్ధాంతరంగా చనిపోవడం కుటుం బాలలో కడువిషాదాన్ని నింపుతుంది, పెళ్లి చేసుకున్న స్త్రీలు చిన్నవయసులోనే విధవరాన్లుగా మిగిలి పోవడం సమాజాన్ని పట్టిపీడిస్తుంది. డ్రగ్స్ తీసుకొని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదు అన్నారు. మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని అన్నారు, కాబట్టి పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నప్పటికి అది ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చింది కాబట్టి సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్ నీ నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కళా లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ కోఆర్డినేటర్ దేగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, గాండ్ల పద్మ, అక్కన్నపేట మండల జేఏసీ ఇన్చార్జి వేముల జగదీష్, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ సభ్యులు తాళ్లపెల్లి జగన్, తాళ్ల పెల్లి ప్రభాకర్, పెట్టెం కుమారస్వామి,ఒగ్గె శేఖర్, చుంచు ఐలయ్య,, తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు సాతురి చంద్రమౌళి,బత్తిని రవీందర్ గౌడ్ ఏర రమేష్, ఏర భీంరాజ్, మేక శంకర్, ఏనుగుల సుధాకర్, పోలు కుమార్ ,చొల్లేటి మంజుల, అరేపల్లి దేవేందర్ ,పోలు హైమా, పంచాయతీ కార్యదర్శులు చిట్యాల శ్రీనివాస్, దీపిక, వివో ఏ వాణి , ప్రజా ప్రతినిధులు ,మహిళలు తదితరులు పాల్గొ న్నారు

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం,జూన్ 5(నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డిలతో కలిసి నూతన వధూవరులు అక్షయ-ఉపేందర్ లకు ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో గురువారం తన వద్ద పనిచేసే సాత్విక్ చెల్లె అక్షయ పెళ్లికి పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు రాంచంద్రారెడ్డిలతో కలిసి హాజరయ్యారు.దూదిగామ కవిత-రాజు దంపతుల ఏకైక కూతురు అక్షయ (సాత్విక్ చెల్లె)పెళ్లి కోమట్లగూడెం పైండ్ల స్వరూప-యాకయ్య ఏకైక కుమారుడు ఉపేందర్ తో ఇనుగుర్తిలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు కిషన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు, వేం రాంచంద్రారెడ్డిలు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భూభారతి రెవెన్యూ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి

### -మాజీ జెడ్పిటిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,జూన్ 5(నినాదం న్యూస్):** తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనేక అధ్యయనాలు, సమీక్షలు జరిపి కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం రైతుల భూవివాదాల పరిష్కారానికి, మరియు ఈ చట్టం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.గురువారం కామేపల్లి మండలం బండిపాడు రాయి గూడెం రిక్కితండ రెవిన్యూ పరిధిలో జరిగిన భూభారతి రెవిన్యూ చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సమస్యల కొరకు తీసుకువచ్చిన ధరణి చట్టం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటి స్థానంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి, కొత్తగా భూభారతి చట్టాన్ని తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి తీసుకొచ్చిందని, దీనివలన భూ వివాదాలు సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి, కొన్ని దశాబ్దాలుగా పెండింగులో ఉన్న గ్రామకంఠం సమస్యలు కూడా ఈ చట్టంతో శాశ్వతంగా తీరనున్నాయని, పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించడం జరుగుతుందని, ప్రతి వ్యక్తికి ఉన్నట్లే వారి భూమికి ఆధార్ నెంబర్ లాగా భూధార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్త పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వేనెంబర్ కు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ప్రతి నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా ట్యాగింగ్ వేసి భూమి సరిహద్దుల్ని కూడా నిర్ణయించే అవకాశం ఉందని, దీనివలన భూమి ఆక్రమించబడటం గానీ, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడం గాని కి కూడా ఎలాంటి అవకాశం ఉండదని చట్టం యొక్క ప్రయోజనాలను వివరించారు. మీ దగ్గరకు వచ్చిన అధికారులకు భూమికి ఎలాంటి సమస్యలు ఉన్నా దరఖాస్తులు ఇవ్వాలని, పరిష్కారం కేవలం 60 రోజులలో లభిస్తుందని, గతంలో ఏర్పడిన ధరణి చట్టం కొంతమందికే ప్రయోజనం చేకూర్చిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం పారదర్శకంగా, శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపిస్తుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీయుద్దీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కన్నమాల శ్రీను, రైతులు గుగులోతు రవి ఉబ్బని నాగార్జున చిన్న పోయిన కృష్ణ సత్తి చిట్టిబాబు, ఉబ్బని ప్రసాదు చిన్న పోయిన సత్యం కానబోయిన వెంకట్ రాములు శివుడు తదితర రైతులు పాల్గొన్నారు.


## ఖరీఫ్ సీజన్ కు రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

### -మణుగూరు ఏడీవో తాతారావు



**ఆళ్లపల్లి జూన్ 5 నినాదం న్యూస్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మణుగూరు వ్యవసాయ సహాయ సంచాలకులు తాతారావు అధ్యక్షతన మండలంలోని ప్రముఖ వ్యాపారస్తులు విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. తదనంతరం తాతారావు మాట్లాడుతూ... విత్తన డీలర్లు తమ లైసెన్సులను సకాలంలో రెన్యువల్ చేయించుకోవాలని బిల్ బుక్స్ ను సమయానుసారంగా ధ్రువీకరించుకోవాలని రైతులకు ఖరీఫ్ సీజన్ కు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో అనిల్ కుమార్, విస్తరణాధికారులు ఏఈఓ విజయ వంశీ, విజయ్, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వేడుకలు



**ఖమ్మం,జూన్ 5(నినాదం న్యూస్):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన విజయం సాధించి ప్రజాసేవలో ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా తొలుత భారీ కేకును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కట్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మేయర్ పునుకొల్లు నీరజ, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యతో కలిసి ప్రసంగించారు. ప్రజా సేవలో ఎంపీ గారి శైలి ఎంతో ప్రత్యేకమని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లా చరిత్రలో ఎవరికీ దక్కనంత అఖండ మెజారిటీతో గెలుపొంది.. ప్రణాళికా ప్రకారం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని వివరించారు. ఆ తర్వాత 500 మందికి అన్నదానం చేశారు.

**50 మందికి పైగా రక్తదానం..**

తలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తొలుత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రక్తదానం చేయడంతో శిబిరం ప్రారంభమైంది. మొత్తం 50 మందికి పైగా రక్తదానం చేశారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, సిబ్బంది సేకరించి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు



**వైరా జూన్ 5 (నినాదం న్యూస్)** వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి. యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా కల ెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. మాట్లా డుతూ. పాఠశాలలో అవసరమైన మౌళిక వసతు లు పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందని, ప్రస్తు త సంవత్సరం కనీసం బడి బాటలో మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చూడాలన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారానికి కృషి

- హైకోర్టు తీర్పు ఆధారంగా సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం
- వైరా మండలం పూసల పాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వైరా జూన్ 5 (నినాదం న్యూస్)** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వైరా మండలం పూసలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా మనకు వచ్చే భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి చట్టం పరిధి మేరకు కృషి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ కు సూచించారు. సాదా బైనామా దరఖాస్తులో భాగంగా లింక్ డాక్యుమెంట్ ఉండాలని, అదే విధంగా సంబంధిత దరఖాస్తులు చట్ట ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసి ఉండాలని అన్నారు.సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ముందు క్షేత్ర స్థాయిలో భూమి ఎవరి కబ్జాలో ఉందో పరిశీలిస్తామని అన్నారు. డెస్క్ వర్క్ ద్వారా పూర్తి చేసే దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ హక్కులలో పేరు మార్పు, డబుల్ ఎంట్రీ తొలగింపు వంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ఆర్.ఎస్.ఆర్. వంటి సమస్యలు క్షేత్ర స్థాయిలో భూ సర్వే ద్వారా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులను హైకోర్టు తీర్పు ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లను ప్రభుత్వం అనుమతి ఇచ్చి శిక్షణ అందిస్తున్నదని మన జిల్లాలో 600 మందికి ప్రస్తుతం శిక్షణ అందుతున్నదని, త్వరలోనే గ్రామ కంట సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. అసైన్మెంట్ భూముల క్రింద పేదలు ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సానుకూల దృక్పథంతో ఉందని, పెద్దలకు మాత్రం పట్టాలు అందవని కలెక్టర్ తెలిపారు. అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు అవుతాయని వీటి ద్వారా త్వరలో భూమి లేని వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రజలు, భూ యజమానులు, రైతులు కూడా సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. భూ హక్కుల రికార్డులపై ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గతంలో కేవలం సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. భూ వివాదాలు ఇక్కడ ఖర్చు లేకుండా పరిష్కారం అవుతాయని కలెక్టర్ తెలిపారు.రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలని అన్నారు. కోతుల బెడద, వరద వంటి సమస్యలు ఉండవని, 4వ సంవత్సరం నుంచి రైతుకు మంచి ఆదాయం వస్తుందని, అప్పటి వరకు అంతర్ పంటల వల్ల ఆదాయం ఆర్జించవచ్చని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని, ఎక్కడైనా అనర్హులకు ఇండ్లు చేరితే స్థానికులు ఫిర్యాదు చేయాలని వెంటనే లిస్టు నుంచి పేరు తొలగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.